ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** మాస్కోలో ఈరోజు జరిగే 22వ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహ అధ్యక్షత వహించనున్నారు.

**2.** జార్ఖండ్ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నెగ్గిన ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు.

**3.** అస్సాంలో వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 72కి చేరుకుంది.

**4.** ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే చివరి, మూడవ టీ20 మ్యాచ్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాతో ఆడుతుంది.

--------

**MORN. PM RUSSIA VISIT**

మాస్కోలో ఈరోజు జరిగే 22వ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహ అధ్యక్షత వహించనున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కలిసి భారత్, రష్యాల మధ్య గల రక్షణ, వాణిజ్య సంబంధాలు, పెట్టుబడి సంబంధాలు, ఇంధన సహకారం, విద్య, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలు వంటి యావత్తు ద్వైపాక్షిక అంశాలపై నరేంద్రమోదీ, అధ్యక్షుడు పుతిన్ తో కలిసి సమీక్షిస్తారు. పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై అభిప్రాయాలను కూడా పంచుకుంటారు. బ్రిక్స్, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్, G20, తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు, UN వంటి వేదికలలో ద్వైపాక్షిక కార్యక్రమాలను కూడా ఇద్దరు నాయకులు సమీక్షిస్తారు. రష్యా, ఆస్ట్రియాల్లో మూడు రోజుల అధికారిక పర్యటన

నిమిత్తం నరేంద్రమోదీ నిన్న సాయంత్రం మాస్కో చేరుకున్నారు. ప్రధానమంత్రికి రష్యా మొదటి ఉప ప్రధానమంత్రి డెనిస్ మంటురోవ్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అధ్యక్షుడు పుతిన్ నిన్న సాయంత్రం ప్రధానమంత్రికి ప్రైవేట్ విందు ఏర్పాటు చేశారు. ఈరోజు రష్యాలోని భారతీయులతో నరేంద్రమోదీ సంభాషించనున్నారు. 2023-24లో భారత్-రష్యా ద్వైపాక్షిక వాణిజ్యం గణనీయంగా పెరిగింది. భారత్, రష్యాల మధ్య బలమైన ఇంధన సహకారం కారణంగా ఇది దాదాపు 65 బిలియన్ డాలర్లకు చేరుకుందని మా ప్రతినిధి తెలియచేస్తున్నారు.

- ఎస్ ఎస్ డి

## HEMANT SOREN CABINET EXPANSION

జార్ఖండ్ అసెంబ్లీలో విశ్వాస పరీక్షలో నెగ్గిన నేపథ్యంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన మంత్రివర్గాన్ని విస్తరించారు. మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్‌ను తన మంత్రివర్గంలో చేర్చుకున్నారు. గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు. క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణం చేసిన 11 మంది ఎమ్మెల్యేలలో ఆరుగురు జేఎంఎం, నలుగురు కాంగ్రెస్, ఒకరు ఆర్జేడీకి చెందిన వారున్నారు. JMM నుంచి చంపై సోరెన్, బైద్నాథ్ రామ్, దీపక్ బిరువా, మిథిలేష్ కుమార్ ఠాకూర్, హఫీజుల్ హసన్ , బేబీ దేవి ప్రమాణం చేశారు. కాంగ్రెస్ నుంచి రామేశ్వర్ ఓరావ్, బన్నా గుప్తా, ఇర్ఫాన్ అన్సారీ, దీపికా పాండే సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్జేడీ నుంచి సత్యానంద్ భోక్తా కూడా ప్రమాణం చేశారు.

- ఎస్ ఎస్ డి

## MORN. NADDA-KERALA VISIT

లోక్‌సభ ఎన్నికల అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తొలిసారిగా కేరళలో పర్యటించనున్నారు. తిరువనంతపురంలో జరిగే రాష్ట్ర బీజేపీ విస్తృత కార్యవర్గ సమావేశంలో, ఇతర కీలక సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. కేరళలో తాజా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ

సీటు గెలిచి, ఓట్ల శాతాన్ని కూడా గణనీయంగా పెంచుకుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు , అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జె.పి. నడ్డా ఈ పర్యటన చేపట్టారు.

- ఎస్ ఎస్ డి

## RAHUL GANDHI-IMPHAL VISIT

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిన్న ఒకరోజు పర్యటన నిమిత్తం మణిపూర్ సందర్శించారు. ఆయన నిన్న ఉదయం అస్సాంలోని కాచర్‌కు చేరుకుని వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాకు చేరుకుని జిల్లాలో సహాయక శిబిరాలలో ఆశ్రయం పొందుతున్న హింసాకాండ బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ఇంఫాల్‌ను సందర్శించిన తర్వాత, రాహుల్ గాంధీ చురచంద్‌పూర్‌కు వెళ్ళారు. అక్కడ సహాయక శిబిరాలను సందర్శించారు. అనంతరం బిష్ణుపూర్ జిల్లాలో పర్యటించి సహాయక శిబిరంలోని ఖైదీలను కలుసుకున్నారు. నిన్న సాయంత్రం ఇంఫాల్ నుంచి బయలుదేరే ముందు రాహుల్ గాంధీ మణిపూర్ గవర్నర్ అనుసూయా ఉయికేని కలుసుకున్నారు.

- ఎస్ ఎస్ డి

### SC NEET HEARING

నీట్ యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైద్య విద్యా పరీక్షను మళ్లీ నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్ లపై సుప్రీంకోర్టు నిన్న విచారణ ప్రారంభించింది. పేపర్ లీకేజీ, ఓఎంఆర్ షీట్ తారుమారు వంటి మోసాలు జరిగిన నేపథ్యంలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని పిటిషన్లు దాఖలయ్యాయి. దీనికి సమాధానం ఇస్తూ సుప్రీంకోర్టు, పరీక్షను రద్దు చేయడమనేది తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకునే చివరి నిర్ణయమని పేర్కొంది. ఈ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, మళ్ళీ పరీక్ష నిర్వహణకు ఆదేశాలిచ్చేముందు, పేపర్ లీకేజీ ఏ మేరకు జరిగిందో తెలియాల్సి ఉందన్నారు. ఈ పరీక్షకు సంబంధించిన మొత్తం 38 పిటిషన్ లపై సుప్రీంకోర్టు ప్రధాన

న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారిస్తోంది.

ఎన్.ఎస్.డి.

## ASSAM-FLOOD

అస్సాంలో వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 72కి చేరుకుంది. రాష్ట్రంలో వరదల పరిస్థితి కొద్దిగా మెరుగుపడినప్పటికీ 27 జిల్లాల్లో 22 లక్షల మందికి పైగా ప్రజలు ఇప్పటికీ వరదల కారణంగా దెబ్బతిన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల వల్ల 91 రెవెన్యూ సర్కిళ్లలో 3100 గ్రామాలలో 49000 హెక్టార్లకు పైగా పంటలు దెబ్బతిన్నాయి. NDRF, SDRF బృందాలు నిన్న 218 మందిని రక్షించాయి. బ్రహ్మపుత్ర, బరాక్, వాటి ఉపనదులన్నీ ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. నిన్న వరద కారణంగా 127 రోడ్లు, 2 వంతెనలు ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 245 సహాయ శిబిరాలు , 298 సహాయ పంపిణీ కేంద్రాలను ప్రారంభించింది. 53 వేల మందికి పైగా సహాయక శిబిరాల్లో ఉన్నారు.

- **ఎస్ ఎస్ డి**

## UKRAINE-POLAND AGREEMENT

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ, పోలాండ్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ కలిసి వార్సాలో ద్వైపాక్షిక భద్రతా ఒప్పందంపై సంతకం చేశారు. నిన్నటి నుంచి వాషింగ్టన్‌లో జరుగుతున్న నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ -నాటో శిఖరాగ్ర సదస్సు ప్రారంభానికి ముందు ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. రక్షణ సహకారం, ఉక్రెయిన్ రక్షణ దళాల అవసరాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు సామాజిక మాధ్యమంలో తెలిపారు. శాంతియుత, బలమైన పోలాండ్‌తో కలిసి శాంతియుత, బలమైన ఉక్రెయిన్ మనుగడ సాగించాలని విశ్వసిస్తున్నట్లు జెలెన్స్కీ చెప్పారు. ఈ ఒప్పందం ద్వారా ఉక్రెయిన్‌కు, ముఖ్యంగా వైమానిక రక్షణకు పోలాండ్ నిరంతర రక్షణ మద్దతును

అందజేస్తుంది. ఉక్రెయిన్‌కు ఇంధన భద్రత కల్పిస్తామని, పునర్నిర్మాణంలో పాల్గొంటామని పోలాండ్ ప్రతిజ్ఞ చేసింది.

**NSD**

## KHARIF CROPS

దేశంలో గత ఏడాది 331 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ పంటలు సాగవగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 378 లక్షల హెక్టార్లలో పంటలు సాగవుతున్నాయి. గతేడాదితో పోల్చితే 14 శాతానికి పైగా సాగు పెరిగింది. ఈ ఏడాది సుమారు 60 లక్షల హెక్టార్లలో వరి నాట్లు వేశారు. ఇది గత సంవత్సరం కంటే 9 లక్షల హెక్టార్లకు పైగా అధికమని వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. 36 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పప్పు ధాన్యాల సాగు జరిగిందని, ఇది గతేడాదితో పోలిస్తే 13 లక్షల హెక్టార్లు అధికమని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

## AMARNATH YATRA – JAMMU

జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంపు నుండి మరో 5433 మంది తీర్థ యాత్రికులు కాశ్మీర్ లోయకు అమర్‌నాథ్ గుహ పుణ్యక్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. నిన్న తెల్లవారుజామున 213 వాహనాలలో యాత్రికులు బేస్ క్యాంపు నుంచి బయలుదేరి వెళ్ళారని మా ప్రతినిధి తెలియచేస్తున్నారు. ఈ బృందంలో 4203 మంది పురుషులు, 1117 మంది మహిళలు, 18 మంది పిల్లలు, 83 మంది సాధువులు, 12 మంది సాధ్వులు ఉన్నారు. వీరిలో 1971 మంది యాత్రికులు తెల్లవారుజామున 3:13 గంటలకు బాల్తాల్‌కు , 3462 మంది పహల్గామ్ బేస్ క్యాంప్‌కు బయలుదేరి వెళ్ళారు. అక్కడి నుండి వారు పవిత్ర గుహాలయానికి చేరుకుని మంచులింగం దర్శనం చేసుకుంటారు.

**- ఎస్ ఎస్ డి**

## MORN. IND SA WOMEN CRICKET

ఈరోజు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే చివరి, మూడవ టీ20 మ్యాచ్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు దక్షిణాఫ్రికాతో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 07:00 గంటలకు ప్రారంభమవుతుంది. ఇదే వేదికపై జరిగిన తొలి మ్యాచ్‌లో 12 పరుగుల తేడాతో విజయం సాధించిన దక్షిణాఫ్రికా ప్రస్తుతం సిరీస్‌లో 1-0తో ముందంజలో ఉంది. కాగా రెండో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమిండియా ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసేందుకు సిద్ధం అవుతోంది.

- ఎస్ ఎస్ డి

## SKILL UNIVERSITY

తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు స్పష్టమైన ప్రతిపాదనలను సమర్పించాలని అధికారులతో పాటు పారిశ్రామిక రంగ ప్రముఖులకు ముఖ్యమంత్రి సూచించారు. వాటిని పరిశీలించి ఇరవై నాలుగు గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక ప్రముఖులతో ముఖ్యమంత్రి నిన్న గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీలో నైపుణ్యాభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

PN

## MORN. NADDA-KERALA VISIT

BJP national president JP Nadda will visit Kerala today marking his first visit to the state following the Lok Sabha elections. He will be participating in an expanded executive meeting of the state BJP in Thiruvananthapuram and other key meetings.

The recent Lok Sabha elections saw the BJP not only open its seat tally in Kerala but also significantly increase its vote share. The BJP achieved a milestone with actor-

politician Suresh Gopi winning the Thrissur Lok Sabha seat by over 72,000 votes. This victory marks the party's first-ever Lok Sabha seat win in Kerala.

Mr. Nadda’s visit is considered highly significant from an organizational perspective eyeing the upcoming local body polls and assembly elections. <><>

**UKRAINE-POLAND AGREEMENT**

**Ukrainian President Volodymyr Zelensky and Polish Prime Minister Donald Tusk have signed a bilateral security agreement in Warsaw . The agreement was signed yesterday a day before the start of the North Atlantic Treaty Organisation (NATO) summit, scheduled to be held in Washington from today. Ukrainian President said in a social media post that Defense cooperation and the needs of the Defense Forces of Ukraine are the main priorities of his government. Mr. Zelensky said, he believes in a peaceful, strong Ukraine together with a peaceful, strong Poland. The agreement spells out Poland's continued defense support for Ukraine, especially air defense. Poland also pledged to support energy security for Ukraine, and participate in reconstruction.**

**AMARNATH YATRA - JAMMU**

Another batch of 5433 pilgrims left Bhagwati Nagar Yatri Niwas base camp in Jammu for the Kashmir valley to perform pilgrimage to Amarnath Cave Shrine. The pilgrims left the base camp in a cavalcade of 213 vehicles early this morning. The batch included 4203 Men, 1117 Women, 18 Children, 83 Sadhus and 12 Sadhvies. Of these 1971 pilgrims left for Baltal at 3:13 AM and 3462 for Pahalgam base camp at 4:03 AM from where they will proceed for their further journey to the holy cave.

**HEMANT SOREN CABINET EXPANSION**

Jharkhand Chief Minister Hemant Soren expanded his cabinet today following the trust vote victory in assembly . Former Chief Minister, Champai Soren included in cabinet. Governor C.P. Radhakrishnan administered the oath at Raj Bhavan. Of the 11 MLAs

sworn in as Cabinet Ministers, six are from the JMM, four from Congress and one from RJD. Champai Soren, Baidnath Ram, Deepak Birua, Mithilesh Kumar Thakur, Hafizul Hasan and Bebi Devi and of JMM took the oath. From Congress Rameshwar Orao, Banna Gupta, Irfan Ansari, and Depika Pandey Singh took oath. Satyanand Bhokta from RJD also took oath. Three changes were made in Hemant cabinet in which two are from Congress and one from JMM. Basant Soren of JMM and Badal Patralekh from Congress were dropped from cabinet.<>

**RAHUL GANDHI-IMPHAL VISIT**

The Leader of Opposition in Lok Sabha Rahul Gandhi has reached Manipur on his one day visit to the state. He arrived this morning at Cachar of Assam and meet flood affected families. Then he reached to Jiribam district of Manipur and interacted with violence affected families who are taking shelter in district. After visiting Imphal, Mr. Gandhi has headed for Churachandpur now. There he will visit relief camps. Afterward he will visit a Bishnupur district and meet inmates of relief camp. The Congress leader will meet Manipur Governor Anusuiya Uikey before leaving Imphal this evening.

**ASSAM-FLOOD**

In Assam, death toll due to flood related incidents has reached 72. The flood scenario of the State improved slightly but over 22 lakh people are still reeling under the deluge across 27 districts. More than 3100 villages of 91 revenue circles affected by flood and over 49000 hectares of crop areas have been damaged across the state. NDRF and SDRF teams rescued 218 people yesterday. River Brahmaputra, Barak and all their tributaries are flowing above danger level. The flood damaged 127 roads and 2 bridge apart from other infrastructures yesterday. The State Government has opened 245 Relief camps and 298 relief distribution centres. There are over 53 thousand people are in the relief camps.

**MORN. IND SA WOMEN CRICKET**

Indian Women's Cricket Team will take on South Africa in the third and final T20 match

of the series at MA Chidambaram Stadium in Chennai today. The match will begin at 07:00 PM. South Africa are currently leading the series 1-nil, after they had won the first match by 12 runs at same venue. While the second match was called off due to rain. Harmanpreet Kaur led Team India will definitely try to level up the series by winning this match. In a video message shared by the official X handle of BCCI Women, India's vice-captain Smriti Mandhana has urged supporters in Chennai to come to stadium in large numbers to extend their support for the Women in Blue. <><>

**MORN. PM RUSSIA VISIT**

Prime Minister Narendra Modi will co chair the 22nd Annual Summit between India and Russia with Russia President Vladimir Putin in Moscow today. During the Annual Summit, Prime Minister Modi and President Putin will review the whole range of bilateral issues, including defence, trade linkages, investment ties, energy cooperation, education, culture, and people-to-people exchanges. They will also share perspectives on regional and global developments of mutual interest. Both leaders will also assess the status of bilateral engagements in groupings such as BRICS, Shanghai Cooperation Organization, G20, East Asia Summit, and the UN. Mr Modi reached Moscow last evening on a three day official visit to Russia and Austria. On arrival, Prime Minister was received by First Deputy Prime Minister of Russia, Denis Manturov at the Vnukovo-II airport and accorded a ceremonial welcome. President Putin hosted a private dinner for the Prime Minister last evening. Today, Prime Minister Modi will interact with the Indian community in Russia. He will also lay a wreath at the Tomb Of The Unknown Soldier in Kremlin and visit the Rosatom Pavilion at the exhibition venue in Moscow. These engagements will be followed by restricted level talks between the two leaders, which will then be followed by delegation level talks.

Our correspondent has filed this report :

**(VOICE CAST - ENG SUPARNA /HIN DIPENDRA)**

***India and Russia have a Special and Privileged Partnership since 2020, which has remained resilient in the wake of multiple geopolitical challenges.***

***__The annual summit between the two leaders is the highest mechanism to steer and drive the cooperation between India and Russia. India-Russia bilateral trade has seen a sharp increase in 2023-24. It has since touched close to 65 billion dollars, primarily due to strong energy cooperation between India and Russia. Trade however remains imbalanced with Indian exports of 4 billion dollars and Indian imports being close to 60 billion dollars. It is a matter of priority in India's discussions with the Russian side. Investment ties between the two countries are also growing, including in the field of energy, banking, railways, and steel. Russia also remains an important partner for India's energy security and defence. Suparna Saikia, Akashvani News, Delhi.__*** In the second leg of his two nation tour, Prime Minister will be visiting Austria later today at the invitation of the Chancellor of Austria. This will be Prime Minister Modi's first visit to Austria. He will hold restricted delegation-level talks with the Chancellor of Austria as well as a high-level business engagement. Austria is an important central European country and offers excellent opportunities for bilateral cooperation in infrastructure, renewable energy, high technology areas, start-up sectors, media and entertainment.